# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

సోమవారం 22 ఏప్రిల్, 2024 | పేజీలు : 05


## ‘బిజెపిపై తప్పుడు ప్రచారం చేస్తున్న జెఎసి’

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** మోడీ ప్రభుత్వం.. బిజెపి పార్టీపై జెఎసి నాయకులు తప్పుడు ప్రచారం చేయడం సరికాదని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరులో ఆయన మీడియాతో మాట్లాడారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని ప్రతి అంశాన్ని మోడీ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. గతంలో రాజ్యాంగంపై మాట్లాడిన అనంత హెగ్డేపై బిజెపి అధిష్టానం క్రమశిక్షణ చర్యలు చేపట్టిందని జెఎసి నాయకులు తెలుసుకోవాలన్నారు. మాజీ సిఎం కెసిఆర్ రాజ్యాంగాన్ని మారుస్తానని మాటలు జెఏసి విస్మరించారా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు బిజెపి పార్టీ ప్రతిష్టను దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఐదు దశాబ్దాలుగా పూర్తికానీ అయోధ్య రామ మందిరాన్ని ఐదు నెలల్లో పూర్తి చేసామని, దేవుని పేరు చెప్పి ఓట్లు తప్పకుండా అడిగే హక్కు తమకు ఉందన్నారు. అంబేద్కర్ కలలు కన్న పేద ప్రజల సంక్షేమానికి అనేక పథకాలు తీసుకువచ్చిన మోడీ ప్రభుత్వం దేశంలో 25కోట్ల మంది పేద ప్రజలకు మేలు చేసారని అన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు పైడిపల్లి పృథ్వీరాజ్ గౌడ్, సీనియర్ నాయకులుదొంగలకొమురయ్య, దొంగల వేణు, మ్యాకల రాజు, బైరి సదానందం, బొజ్జపురి పృథ్వీరాజ్, మాడుగుల అజిత్, అలుగు భాస్కర్, రంజిత్, మధు తదితరులు పాల్గొన్నారు.

## కంఠమహేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు



**ప్రజాపక్షం/పర్వతగిరి:** మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన కంఠమహేశ్వరస్వామి, వనం మైసమ్మ, ఎల్లమ్మ గుడి ప్రారంభోత్సవ కార్యక్రమంలో గౌడ కుల బాంధవుల ఆహ్వానం మేరకు నూతనంగా ప్రతిష్టించిన కంఠ మహేశ్వరస్వామిని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్‌రావు, మండలాధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్‌నాయక్, ఎంపీటీసీ బొట్ల మహేంద్ర, ఎస్టీ సెల్ అధ్యక్షుడు భాస్కర్, ప్యాక్స్ డైరెక్టర్ జూలపల్లి గంగాధర్‌రావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కూసం రాంచందర్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ పిన్నింటి సునీల్‌రావు, నాయకులు మేచినేని మాధవరావు, కంటెం సుధాకర్, జుల్లపెల్లి సురేందర్‌రావు, మంద రవి, గరుగు రాజు, వంగ సాయికృష్ణ, బొట్ల కనుకరాజు, బొట్ల వెంకన్న, జంగ సాంబయ్య, గౌడ సంఘం బాధ్యులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

* మండల కేంద్రంలో పురాతన శివాలయాన్ని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. పురాతన శివాలయంలో నిత్యం పూజలు చేస్తున్న కక్కెర్ల ఐలయ్యని గుడికి సంబంధించిన చరిత్ర వివరాలు అడిగి తెలుసుకొని పునర్నిర్మాణానికి తన వంతు సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అధైర్యపడొద్దు..
# అండగా ఉంటాం:భవేశ్‌మిశ్రా

చిన్నారి అక్షయకు మెరుగైన వైద్య సేవలు అందిస్తాం

తల్లిదండ్రులకు నేరుగా ఫోన్ చేసి వాకబు చేసిన జిల్లా కలెక్టర్

తక్షణమే మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యశాఖాధికారులకు ఆదేశం



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** భూపాలపల్లి పట్టణంలోని ఎల్బీనగర్ కు చెందిన కాజ్ పేట నరేష్, సుమలత దంపతులకు ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. గత సంవత్సరం దీపావళి వేడుకలు సమయంలో తన అన్నయ్య టపాకాయలు కాలుస్తుండగా ప్రమాదవశాత్తు అక్కడే ఉన్న చిన్నారి అక్షయ (7) బట్టలకు అంటుకుని రెండు కాళ్లు, నడుం వరకు తీవ్రంగా కాలి గాయపడింది. ఈ క్రమంలో తన కూతురును ఎంజిఎం ఆస్పత్రిలో వైద్య సేవలు అందించారు. అక్షయ పూర్తిగా కోలుకోలేదని, రెండు కాళ్లలో ఒక కాలికి ఆపరేషన్ చేయాల్సి వస్తుందని వైద్యులు తెలిపారని, దీనికి కనీసం రెండు లక్షల రూపాయల వరకు ఖర్చు అవుతుందని చిన్నారి తండ్రి నరేష్ చెప్పిన విషయమై పాపకు వైద్య సేవలపై స్పందించిన జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తక్షణమే పాపకు వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు. వైద్యాధికారుల సలహా మేరకు ఇక్కడ సాధ్యపడకపోతే మెరుగైన వైద్య సేవలకు హైదరాబాద్ పంపిస్తామని అందుకు అయ్యే ఖర్చులకు చెల్లిస్తామని పాప తల్లిదండ్రులతో ఫోన్ లో మాట్లాడి మెరుగైన వైద్యసేవలు అందిస్తామని ధైర్యం కల్పించారు. ఈ విషయంపై స్పందించిన జిల్లా కలెక్టర్ కు పాప తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలిపారు. జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్‌లో భారీగా చేరికలు



**ప్రజాపక్షం/సంగెం:** మండలంలోని రామచంద్రాపురం కాంగ్రెస్ అధ్యక్షుడు ఈగ బిక్షపతి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి నాగరబోయిన మల్లయ్య యాదవ్, తోపుచెర్ల వెంకన్న, సుంచికాల దేవేందర్‌రావు, జక్క రమేశ్ యాదవ్, నాంపల్లి రాజయ్య, ఎర్రమంటి నవీన్, బచ్చాటి రాంబాబు, శ్రీకాంత్, ప్రశాంత్, కత్తి రాజాలు ఆదివారం హన్మకొండలోని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి నివాసంలో కాంగ్రెస్‌లో చేరిన వారికి కండువా కప్పి ఎమ్మెల్యే రేవూరి పార్టీలోకి ఆహ్వానించారు.

## బిజెపిని గద్దె దించితేనే ప్రజాస్వామ్యానికి రక్షణ

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** భారత రాజ్యాంగాన్ని మారుస్తామన్న బిజెపిని ఓడించి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాలని తెలంగాణ పౌర ఐక్య కార్యాచరణ కమిటీ (జెఎసి) నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి ములుకనూరు గ్రామంలో భారత రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ సెంటర్ వరకు సాగిన ర్యాలీలో పదేండ్లలో బిజెపి ప్రభుత్వ వైఫల్యాలను ఫ్లెక్సీపై ప్రదర్శిస్తూ నిరసన వ్యక్తంచేసారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా పౌర జెఎసి నాయకులు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం వల్ల భారత రాజ్యాంగానికి ప్రమాదం పొంచి ఉందన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నిరంకుశ విధానాలను అవలంబిస్తూ మత ప్రాతిపాదికన రాచరికపు పాలన కొనసాగిస్తుందన్నారు. రాజ్యాంగ సంస్థలైన సిబిఐ, ఇడి, ఐటి, ఇసిలను వారి విధులకు ఆటంకం కలిగిస్తూ స్వప్రయోజనాల కోసం వాడుకుంటుందన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి ప్రత్యామ్నాయంగా ఆర్ఎస్ఎస్ విధానాలను తీసుకువచ్చేందుకు మోడీ ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. దేశంలోని ప్రజాస్వామ్యవాదులు, ప్రజాసంఘాలు, ప్రతిపక్ష పార్టీలు, ప్రజలు దీనిని ఖండించాలన్నారు. భారత రాజ్యాంగం ద్వారానే దేశంలోని ప్రజలు స్వేచ్ఛ, సమానత్వంతో జీవిస్తున్నారన్నారు. నల్ల వ్యవసాయ చట్టాలను తీసుకువచ్చి వాటిని వ్యతిరేకించిన 750మంది రైతులను చంపారన్నారు.



మతం, దేవుని పేరుతో విద్వేషాలను సృష్టించి ఓట్లను రాబట్టుకోవాలని బిజెపి చూస్తుందన్నారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగ రక్షణకు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కు ద్వారానే బిజెని ఓడించాలన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ జెఏసి ఛైర్మన్ కవ్వా లక్ష్మారెడ్డి, కోఆర్డినేటర్లు డ్యాగల సారయ్య, ప్రొఫెసర్ వీరన్న నాయక్, చెప్యాల ప్రకాష్, డాక్టర్ ఎదులాపురం తిరుపతి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలుగూరి రాజు, అంబేద్కర్ సంఘం నాయకులు బొల్లంపెల్లి రాజు, కండె సుధాకర్, కాంగ్రెస్ నాయకులు ఆదరి రవీందర్, అశోక్ ముఖర్జీ, గజ్జెల రమేష్, మంగ రాంచంద్రం, దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బాధిత కుటుంబాలకు పరామర్శి

**ప్రజాపక్షం/ఖానాపూర్ :** కొత్తూరు గ్రామంలో ఇటీవల మరణించిన లావుడ్యా యాకూబ్, అల్లాడి లక్ష్మి కుటుంబాలను ఖానాపురం మండల పార్టీ అధ్యక్షుడు శాఖమూరి హరి బాబు,నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డిలు ఆదివారం సందర్శించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట మండల నాయకులు, మాజీ వార్డు నెంబర్ కందుల సాంబయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు జాటోత్ నరసింహనాయక్, మండల సహాయ కార్యదర్శి జంగిలి రాజ్‌కుమార్, మాజీ వార్డునెంబర్ అజ్మీర రాజు నాయక్, మాజీ అధ్యక్షుడు ఆరే సంపత్ కుమార్, సీనియర్ నాయకులు నాంచారి కుమార్, వల్లే రవి, మహంకాళి నరేష్, జాటోతు బాలు, జాటోతు రామకోటి, రాజు, అంగోతు రాజు ఉన్నారు.

## నేటి నుండి ధ్వజస్తంభ పునర్ ప్రతిష్ట మహోత్సవం

**ప్రజాపక్షం/జఫర్గడ్ :** జఫర్గడ్ మండల కేంద్రంలోని ఉమా నీలకంఠ పరమేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం నుండి ధ్వజస్తంభ పునర్ ప్రతిష్ట మహోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందని ఆలయాల కమిటీ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య తెలిపారు. సోమవారం రోజున ఉదయం గణపతి పూజ పుణ్యావాచకం మృతికనంది పంచగవ్య ప్రాసన యాగశాల ప్రవేశం యోగిని వాస్తు క్షేత్రపాలక ప్రధాన కలశ స్థాపన పర్య జీర్ణకం, కుండ సంస్కారం అగ్ని ప్రతిష్ట స్థాపిత దేవత మూల మంత్ర హవాసములు. మధ్యాహ్నం ధ్వజస్తంభానికి జలధివాసం ఆదివాసంగ హోమంలు హారతి మంత్రపుష్ప తీర్థ ప్రసాదములు ఉంటాయని, కావున జఫర్గడ్ వడ్డే గూడెం గ్రామ ప్రజలు ఇట్టి కార్యక్రమానికి హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. మంగళ కార్యక్రమాలు ఉంటాయని అన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**ప్రజాపక్షం/ఏటూరునాగారం :** మన చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి చిత్ర మిశ్రా ఐఏఎస్ అన్నారు మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయం ఐటీడీఏ క్వార్టర్స్ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందిని ఆదేశించడంతో పిఓ ఆదేశాల మేరకు ఐటిడిఏ కార్యాలయ సిబ్బంది ఐడిడిఏ కోటర్స్ చుట్టూ పరిసరాలలో పేరుకుపోయిన చెత్త చెదారం, పిచ్చి మొక్కలను తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు. ఐటీడీఏ క్వార్టర్స్ చుట్టూ పిచ్చి మొక్కలు మొలిచి చెత్త చెదారం తో దుర్వాసన వెదజల్తు వెదజల్లుతూ పాములు తేళ్లు సంచరిస్తూ ఉండేవి, పిఓ ఆదేశాలతో సిబ్బంది పరిసరాలను శుభ్రం చేయడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

## పాలిసెట్ దరఖాస్తులకు నేడే చివరి తేదీ

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** సాంకేతిక విద్యా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాలిటెక్నిక్ ప్రవేశ(పాలిసెట్. 2024) పరీక్ష కొరకు దరఖాస్తు చేసుకోడానికి ఈనెల 22న చివరి తేదీ అని స్థానిక వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ డాక్టర్ బైరి ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకునే విద్యార్థులు ఎస్సీ, ఎస్టీలకు రూ. 250, ఇతర కేటగిరి విద్యార్థులకు రూ. 500 ఫీజు చెల్లించాలన్నారు.www.polycet.sbtet.telangana.govin ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

# భువనగిరికి తరలిన కాంగ్రెస్ శ్రేణులు



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి :** భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరన్‌కుమార్‌రెడ్డి నామినేషన్ సందర్భంగా జరుగుతున్న సభకు జనగామ నుండి కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలతో తరలి వెళ్లారు. డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వద్ద కాంగ్రెస్ యువ రాష్ట్ర నాయకులు కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి, నియోజకవర్గ కోఆర్డినేటర్ భవానిరెడ్డి జెండా ఊపి వాహనాల్ని ప్రారంభించారు. నియోజకవర్గం నుండి 800 వాహనాల్లో బూత్ స్థాయి నాయకులు మొదలు కొని గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా నాయకులు, కార్యకర్తల వరకు అందరు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ భువనగిరిలో కాంగ్రెస్ గెలుపు ఖాయమన్నారు. గ్రామ స్థాయి నుండి నియోజకవర్గ స్థాయి వరకు కార్యకర్తలు కష్టపడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నారన్నారు. అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేయడం జరిగిందన్నారు. ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 10లక్షల ఆరోగ్య శ్రీ, ఇందిరమ్మ ఇండ్లు ఇలా అనేక పథకాల్ని ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు. ప్రజలు కాంగ్రెస్ వెంటే ఉన్నారని మా ఓటు కాంగ్రెస్‌కే అంటు శపథం చేసి చెబుతున్నారన్నారు. పార్టీ శ్రేణులు సైతం ఉత్సాహంగా పనిచేస్తున్నాయని, అనుకున్న దానికి మించి అధిక మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి గెలవడం ఖాయమన్నారు. బిజెపి, బిఆర్ఎస్ అభ్యర్థులు ఎన్నిక కుయుక్తులు పన్నినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. భారీ సంఖ్యలతో తరలిని నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు బడికె ఇందిర, రాకేష్‌రెడ్డి, గిరి కొండల్‌రెడ్డి, బనుక శివరాజ్ యాదవ్, గంగం బాల్‌రెడ్డి, వంగాల కళ్యాణి, మండల పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, మేడ శ్రీనివాస్, పిఎసిఎస్ ఛైర్మన్ నిమ్మతి మహేందర్‌రెడ్డి, ఎంపిటిసి బాలరాజు, పిఎసిఎస్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఆలేటి సిద్దిరాములు తదితరులు పాల్గొన్నారు

# పదవీ విరమణ ప్రతి ఉద్యోగికి తప్పనిసరి



**ప్రజాపక్షం/నెక్కొండ :** ఉద్యోగ జీవితంలో పదవి విరమణ ప్రతి ఉద్యోగికి తప్పనసరి ఎంఈఓ రత్నమాల అన్నారు. వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని పనికర ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ పదవి విరమణ పొందిన సత్యనారాయణ ఉపాధ్యాయుడిని ఉద్దేశించి అన్నారు. ఉపాధ్యాయులు సత్యనారాయణ మాట్లాడుతూ తాను ఉన్నత చదువులు చదివి ఉద్యోగం రాక మెడికల్ రిప్రెజెంట్‌గా పనిచేస్తున్న సమయంలో మా నాన్న అన్నామలై యూనివర్సిటీలో బిఈడి అప్లయ్ చేసి నన్ను పరీక్షలు రాయించారని నా ఈ ఉద్యోగానికి మూల కారణం మా తండ్రి గారేనని ఉద్యోగంలో చేరాక నాకు పిఆర్‌టియూ ప్రస్తుత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపాల్‌రెడ్డి ఆదర్శంగా తీసుకొని పనిచేశానని, 24 సంవత్సరాల ఉపాధ్యాయ జీవితంలో తోటి ఉపాధ్యాయులు, ఆయా గ్రామాల ప్రజలు, విద్యార్థిని, విద్యార్థుల, సహాయ సహకారాలతో సంపూర్ణమైన ఉద్యోగ జీవితం పూర్తి చేసినట్లుగా భావిస్తున్నానని, నా సర్వీసులో ఎవరినైనా ఇబ్బంది పెడితే మన్నించాలని సభాముఖంగా ఆయన అన్నారు. పిఆర్‌టియూ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, రాష్ట్ర పిఆర్‌టియూ జనరల్ సెక్రటరీ అబ్దుల్ గఫార్, రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు రాపోలు యాకయ్య, గురజాల శ్రీధర్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు రవీంద్రనాథ్, మండలాధ్యక్ష, కార్యదర్శులు, ప్రతాప్‌సింగ్, యాకూబ్‌రెడ్డిలు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి సమాజంలో చాలా పవిత్రమైనదని మన నుండి అక్షరాలు నేర్చిన వారు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని వారి విజయానికి బీజం మన విద్య నేర్పిన విధానమేనని ఈ వృత్తి చాలా పవిత్రమైనదిగా భావిస్తున్నామని వక్తలు అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, సుకన్య, అనిత, శ్రీధర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఆరూరి సమక్షంలో బీజేపీలో చేరికలు

**ప్రజాపక్షం/హసన్‌పర్తి :** వర్ధన్నపేట మున్సిపాలిటీ 5వ డివిజన్ గుబ్బేటితండాకు చెందిన బీఆర్ఎస్ యువకులు బానోతు సర్బాన్, బానోతు శ్రీనివాస్, అనిల్, సంపత్, బాలాజీ, ప్రవీణ్, బూడియాలతో మరో 50 మంది యువకులు వరంగల్ పార్లమెంటు బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేశ్ సమక్షంలో బీజేపీలో చేరారు. ఏనుమాముల 14వ డివిజన్ పత్తి సుభాష్ ఆధ్వర్యంలో 80 మంది బీఆర్ఎస్ నాయకులు కోరుట్ల శ్రీనివాస్, దేవేందర్, మోతి రవి, కొక్కెరకొండ కుమారస్వామి, ఆవుల మల్లేశ్, అరకుల రమేశ్, మామిడాల రాజమౌళి బీజేపీలో చేరారు. 43వ డివిజన్ రామగోపాలపురం నుంచి సదావుల రాజశేఖర్, యాడాల భాను, జోరిక ఉదయ్, తుంగ రుషి, కంచనపల్లి రాజు, రాకేష్, దోమ రమేశ్ బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై యువత భారీగా చేరుతున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. పెంబర్తి గ్రామ బీఆర్ఎస్ ఎంపీటీసీ కొయ్యడ దీపిక సందీప్, మాజీ వార్డుసభ్యులు బలగం రవీందర్‌గౌడ్ బీఆర్



ఎస్ నుంచి బీజేపీలో చేరగా ఆరూరి రమేశ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు ధర్మారావు, శ్రీధర్, పార్లమెంటు కన్వీనర్ కుమారస్వామి, జడ్పీ వైస్ ఛైర్మన్ గజ్జెల శ్రీరాములు, కార్పోరేటర్ గురుమూర్తి శివకుమార్, ప్యాక్స్ ఛైర్మన్ జక్కు రమేశ్, మాజీ మార్కెట్ డైరెక్టర్ ఏకాంతం గౌడ్, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిపల్లి రాజేశ్వర్‌రావు, ఏఎంసీ డైరెక్టర్ గుడ్ల సుభాష్, బీజేపీ నాయకులు బన్న ప్రభాకర్, రామగోపాలపురం అధ్యక్షుడు రాజశేఖర్, నాయకులు బన్న ప్రభాకర్, కొయ్యడ రాజు, నరేందర్, నరసింహ్మ పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ప్రజాపక్షం/గణపురం :** గణపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో 1993/94 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకుని 30 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బాల్య మిత్రులందరు ఆదివారం రోజు కలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అందరికీ అందరూ ఒకరికి ఒకరు పలకరించుకుంటూ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ యోగ క్షేమాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో 51 మంది పూర్వ విద్యార్థులు పాల్గొని ఆత్మీయ సమ్మేళన ప్రోగ్రాం ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యులు అయినటువంటి గుర్రం తిరుపతి గౌడ్, బొట్ల కృష్ణంరాజు, అంకం చంద్రమౌళి, గుర్రాల శ్రీనివాస్ రెడ్డి, గుంటోజీ సదానందం, చిలుమోజు భాస్కర్, బందారపు తిరుపతి గౌడ్, నారగాని ప్రసాద్, నారగాని లక్ష్మణ్, కుక్క ముడి సంపత్, అల్లం స్వామి, మార్క కుమారస్వామి, గొట్టె పురుషోత్తం, పి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం జరిగింది. ఈ 30 వసంతాల తీపి గుర్తుగా ఒక మెమొంటో తయారు చేపించి అందరూ ఒకరికొకరు అంద చేసుకున్నారు.

## ఘనంగా ఆకుల శ్రీనివాస్ పదవీ విరమణ




**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి :** ములుగు బండారుపల్లి జడ్పిహెచ్ఎస్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఆకుల శ్రీనివాస్ పదవి విరమణ దినోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తికే తన 34 సంవత్సరాల సర్వీసుతో ఎందరో విద్యార్థిని విద్యార్థులను శ్రీనివాస్ తీర్చిదిద్దారని పరమ పవిత్రమైనది ఉపాధ్యాయ వృత్తి అని తెలుపుతూ శ్రీనివాస్‌కు పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిఈబి కార్యదరిశ అన్నెం విజయమ్మ, ఎంఈఓ సామల శ్రీనివాసులు, జిల్లా సెక్టోరియల్ అధికారులు అర్షం రాజు, రమాదేవి, ఉపాధ్యాయ సంఘ బాధ్యులు శిరుప సతీష్‌కుమార్, ఏళ్ళ మధుసూదన్, కాసర్ల రమేష్, జక్కుల వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## పశువుల అక్రమ రవాణాపై పోలీసుల ఉక్కుపాదం



**ప్రజాపక్షం/గోవిందరావుపేట :** పశువులను అక్రమంగా తరలిస్తున్న వారిని అదుపులోకి తీసుకొని చర్యలు తీసుకున్నట్లు పస్రా ఎస్సై కమలాకర్ తెలిపారు. ఆదివారం పస్రా ఎస్ఐ జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు తన సిబ్బందితో కలిసి పస్రా పోలీస్‌స్టేషన్ పరిధిలో గోవిందరావుపేట గ్రామంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా 3 వాహనాలు ఒక డిసిఎం, బొలెరో, గూడ్స్ వాహనాలను అనుమానాస్పద స్థితిలో ములుగు వైపు వెళుతుండగా ఎస్ఐ వాటిని వెంబడించి పట్టుకొని చూడగా 3 వాహనాల్లో మొత్తంగా 24 పశువులు బందించబడి ఉన్నాయి. ఆ వ్యక్తులకు ఎస్ఐ విచారించగా వారు ఆ పశువులను చర్ల నుండి అక్రమ రవాణా చేస్తున్నామని ఒప్పుకోవడంతో ఎస్ఐ నిందితులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పశువులను అక్రమ రవాణా చేయడం చట్టరీత్యా నేరమని, ఎవరైనా ఇటువంటి వాటికి పాల్పడితే కఠినంగా శిక్షిస్తామని తెలిపారు. బుదరావుపేట గ్రామానికి చెందిన గుగులోత్ బాలాజీ, కొమ్మలకు చెందిన శ్రీను, రవీందర్, మల్లంపల్లికి చెందిన యుగేందర్, జంగాలపల్లికి చెందిన కనకమ్ నరేష్‌ల పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## ప్రజాసేవకు పట్టం కట్టండి : మోకు కనకారెడ్డి



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి :** ప్రజా సేవకు అంకితమై ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్న భువనగిరి పార్లమెంట్ సిపిఎం అభ్యర్థి జహంగీర్‌కు ఓటు వేయాలని సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి కోరారు. ఆదివారం జనగామ మండలంలోని మరిగడి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వయించారు. ఈ సందర్భంగా కనకారెడ్డి మాట్లాడుతూ బిజెపి, కాంగ్రెస్ అభ్యర్థులు ఎనాడు ప్రజల కష్ట సుఖాల్లో పాలు పంచుకోలేదన్నారు. అడ్డగోలుగా దోపిడి చేస్తూ తమ ఆస్తుల్ని కూడబెట్టుకున్నారని, అలాంటి వారికి ఓటు వేసి గెలిపిస్తే మరింత దోపిడి చేస్తారన్నారు. డబ్బులు ఖర్చు చేసి గెలిచిన తరువాత డబ్బు సంపాదననే వారి ధ్యేయంగా ఉంటుందన్నారు. ప్రజల్లో లేకుండా వ్యాపారాలే లక్ష్యంగా పనిచేసే నాయకుల్ని నమ్మొద్దన్నారు. భూర్జువా పార్టీల ఎంపిలు కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా పనిచేస్తారని ఇలాంటి వాని నమ్మి మోసపోవద్దు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి, మండల కార్యదర్శి బోడ నరేందర్, జిల్లా కమిటి సభ్యులు ఉపేందర్, నాయకులు మీట్యానాయక్, కూరాకుల శ్రీనివాస్, బోడ రాములు, బోడ లక్ష్మ య్య, కాసాని సిద్దులు శీను పాల్గొన్నారు.

# ప్లాట్లు స్వాధీనం చేసుకున్న ఐదు మంది అరెస్ట్

**ప్రజాపక్షం / సంగారెడ్డి ప్రతినిధి :** నకిలీ పత్రాలు ,నకిలి ఓనర్ ను సృష్టించి కోట్ల విలువ చేసే ప్లాట్లను కొల్లగొట్టేందుకు స్వాదీనం చేసుకునేందుకు ప్రయత్నించిన నకిలీ డాక్యుమెంట్స్ ,నకిలీ ఓనర్ ను సృష్టించి ప్లాట్ కాజేయాలని చూసిన 5 మంది వ్యక్తులను న్యాయ స్థానం ముందు ప్రవేశ పెట్టినట్లు సీసీయస్ పోలీసు యంత్రాంగమని వివరాలు వెల్లడించిన సంగారెడ్డి జిల్లా పోలీస్ సూపరెంటెండెంట్ చెన్నూరి రూపేష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు ప్రెసిడెంట్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో భూముల విలువలు పెరగడంతో అక్రమార్కులు అడ్డదారిలో డబ్బులు సంపాదించాలని నకిలీ పత్రాలను నకలీ ఓనర్ లను సృష్టిస్తూ అమాకయ ప్రజల స్థలాలను కాజేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. అమీన్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నివాసం ఉంటున్న కరుపోతుల మహేష్ తండ్రి ఉప్పలయ్య గత సంవత్సరము 2023జనవరి నెలలో అమీన్ పూర్ గ్రామంలో 120 గజాల ప్లాట్‌ను అసలు యజమాని అయినటువంటి ఎస్.బి. పరమేశ్ పరమేశ్వరయ్య వద్ద నుండి కొనుగోలు చేయగా అదే కాలనీలో నివాసం ఉంటున్నతిరుపతి రాథోడ్ దేవేందర్ రెడ్డి, రవి గౌడ్, దుర్గా ప్రసాద్ అశోక్ ,సుభ్బారావుల చాలా కాలంగా ఖాలీగా ఉన్న కరుపోతుల మహేష్ 120 గజాలు ప్లాట్ ను కాజేయాలని తప్పుడు డాక్యుమెంట్ సృష్టించి రూపాయలు 20 లక్షలు ఇచ్చి సెటిల్మెంట్ చేసుకోమ్మని లేకపోతే ఇబ్బందులకు గురి చేస్తామని బెదరించడం మొదలు పెట్టారు. కరుబోతుల మహేష్ పోలీసులను ఆశ్రయించగా కేసు నమోదు చేసిన అమీన్ పూర్ పోలీసుల విచారణలో ఏమనగా పిర్యాద యొక్క ప్లాట్ ను ఏలాగైన చేజిక్కుంచుకోవాలని పతకం పన్నిన తిరుపతి రాథోడ్ అనే వ్యక్తి పాకాలపాటి జాన్ స్టీవెన్సన్ అనే వ్యక్తి పేరును పరమేశ్వరయ్య అన్నట్లుగా నకిలీ ఆదార్ కార్డు తయారు చేసి పీటీఐ నెంబర్ ,ఇంటి నెంబర్ నకీలి డాక్యుమెంట్స్ సృష్టియించి అతని నుండి తిరుపతి రాథోడ్ డాక్యుమెంట్ నెంబర్ 113/2023 ప్రకారంగా తేది 30.06.2023 నాడు జిపిఎ చేసుకున్నట్లు తప్పుడు డాక్యుమెంట్ సృష్టించారు.

జిల్లా పోలీస్ సూపర్టెండ్ ఆదేశనుసారం ఇన్వెస్టేగేషన్ ప్రారంభించిన సీసీయస్ పోలీసులు నిందితులను అరెస్ట్ చేసి న్యాయస్థానం ముందు ప్రవేశ పెట్టగా నిందితుడు దుర్గాప్రసాద్ పరారీలో ఉన్నట్లు తెలిపారు.

## ఒబిసి జిల్లా ఉపాధ్యక్షుడిగా అయ్యప్ప

**ప్రజాపక్షం/మునిపల్లి :** భారతీయ జనతా పార్టీ ఓబిసి సంగారెడ్డి జిల్లా ఉపాద్యక్షునిగా మండలంలోని మల్లీకార్జున పల్లి గ్రామానికి చెందిన అయ్యప్ప స్వామి నియమితులయ్యారు. ఈ మేరకు ఆయనకు జిల్లా అద్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం అయ్యప్ప స్వామి మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇంతటి బాద్యతలు అప్పగించినందుకు జిల్లా అద్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి తనకు సహకరించిన బీజేపి మండల అద్యక్షుడు ఉపేందర్ ప్రదాన కార్యదర్శి రామ్ రఘు, తదతరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పార్టీ కోసం పని చేసన ప్రతి కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందని తెలిపారు.

## జూన్ 1వరకు ఎగ్జిట్ పోల్స్ నిషేదం

### కలెక్టర్ క్రాంతి వల్లూరి

**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి :** ఈ నెల 19 నుండి జూన్ 1 సాయంత్రం ఆరున్నర గంటల వరకు ఎగ్జిట్ పోల్స్ జాతీయ ఎన్నికల సంఘం నిషేదంచినట్లు జిల్లా ఎన్నికల అధికారి క్రాంతి వల్లూరి తెలిపారు.నిబంధనల విరుద్దంగా ఎగ్జిట్ పోల్స్ నిర్వహించిన పత్రికల్లో ప్రచురించిన టీవీ ఇతర ప్రసాద మాద్యమాలో ప్రసారం చేసిన సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన చట్ట ప్రకారం చర్యలు తీసుకునున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. నిబందనలకు లోబడి జూన్ 1 సాయంత్రము 6.30 గంటల వరకు ఎగ్జిట్ పోల్స్ ఎవరు నిర్వమించవద్దని తెలిపారు. ఎగ్జిట్ పోల్స్ నిర్వహించిన వారిపై ప్రజాప్రాతినిద్య చట్టం 1951 సెక్షన్ 126(ఎ) ప్రకారం శిక్షార్హులని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ ముఖ్య నేతలు

**ప్రజాపక్షం/టేకుమట్ల :** మండలంలోని బిఆర్ఎస్ ముఖ్యనేతలు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొటగిరి సతీష గౌడ్ అధ్వర్యంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.వెల్లంపల్లి ఎంపిటిసి సంగి రవి, అంకుషాపూర్ మాజీ సర్పంచ్ పండుగ శ్రీనివాస్ తో పాటు 70మంది బిఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి కాంగ్రెస్ పార్టీ కాండువా కప్పి ఆహ్వానించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, రాష్ట్ర నాయకులు కటంగూరి రాం నర్సింహారెడ్డి, జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి తిప్పిరెడ్డి కృష్ణరెడ్డి, గట్టయ్య, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గోన్నారు. పెద్దసంఖ్యలో ప్రజలు హాజరయ్యారు.

## బిజెపి ఇంటింటి ప్రచారం



**ప్రజాపక్షం/నెక్కొండ :** భారతీయ జనతా పార్టీ గుర్తు కమలం గుర్తుపై ఓటు వేసి ఎంపి ఎన్నికలలో సీతారాం నాయక్‌ను గెలిపించాలంటూ బిజెపి 249వ బూత్ అధ్యక్షుడు రాపాక సందీప్ ఆధ్వర్యంలో ఆదివారం ఇంటింటా భారతీయ జనతా పార్టీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు అంబాల రాంగోపాల్, మండల పార్టీ అధ్యక్షుడు సొంటిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డిలు మాట్లాడుతూ ఈ రోజు తెలంగాణ రాష్ట్రంలో మొన్నటి వరకు ఉన్న బిఆర్ఎస్ నేటి కాంగ్రెస్ చెప్పుకుంటున్న కార్యక్రమాలలో కేంద్ర ప్రభుత్వం నిధులే ఎక్కువగా ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను వారు చేసినట్లుగా ప్రచారం చేస్తున్నారు తప్పా చేసింది ఏం లేదని ఓటర్లతో వారన్నారు. గత పది సంవత్సరాల నుండి నరేంద్రమోడీ నాయకత్వంలో దేశంను సంపన్నంగా, శాంతియుతంగా, ఉన్నదని కరోనా లాంటి విపత్కర పరిస్థితి ఎదుర్కొన్న నాయకుడు నరేంద్రమోడీ చేసిన పనులను వివరించారు. కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు తాలూరి లక్ష్మయ్య, ఎస్టి మోర్చా మండలాధ్యక్షుడు మైబు, పాలు బూత్‌ల అధ్యక్షులు, శ్రీరంగం శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పాతలింగయ్య పలిలో 25 మంది బిజెపిలో చేరిక



**ప్రజాపక్షం/పాపన్నపేట :** దేశంలో నరేంద్ర మోదీ ఆదర్శవంతమైన పరిపాలనను, అభివృద్ధిని చూసి, బిజెపి లోకి నాయకులు చేరుతున్నారని బిజెపి మెదక్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ అన్నారు. మండల పరిధిలోని పాత లింగయ్య పల్లి లో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల నుండి సుమారు 20 మంది నాయకులు భారతీయ జనతా పార్టీలో ఆయన సమక్షంలో చేరారు. దేశాన్ని ఆర్థికంగా ప్రపంచ స్థాయిలో నిలబెడుతున్నందుకు బిజెపి పట్ల ఆకర్షితులై బిజెపి పార్టీలో నాయకులు చేరుతున్నారన్నారు. పార్టీలో చేరిన వారిలో ముక్క విట్టల్, కృష్ణ, నవీన్, దత్తు, కుమార్, బీరప్ప, రాజు, చింతకాయల రాములు, మల్లేశం, సాయిలు రవి, దామోదర్, సంగమేష్ వినోద్ దత్తు ఉన్నారు..ఈ కార్యక్రమంలో మండల బిజెపి పార్టీ అధ్యక్షులు బి కొండ రాములు, పాత లింగయ్యపల్లి భూత అధ్యక్షులు శంకర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నాయకులు



**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి :** ఐలాపూర్ గ్రామం నుండి బీఆర్ఎస్ నాయకులు ఏఐసీసీ సెక్రటరీ రోహిత చౌదరి ఆద్వర్యంలో కాంగ్రెస్ లోనికి చేరారు. ఆయన వారికి కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎం.ఏ ఫహీమ్ ఆద్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఏఐసీసీ సెక్రటరీ రోహిత చౌదరి మాజీ ఎమ్మెల్యే మైనం పల్లి హనుమంతరావు, ప్రభుత్వ సలహాదారు హర్కర్ వేణుగోపాల్ రావు డిసీసీ ప్రెసిడెంట్ నిర్మల జగ్గారెడ్డి మెదక్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మదు ముదిరాజ్ పటాన్ చెరు కాంగ్రెస్ ఇంచార్జీ కాట శ్రీనివాస్ గౌడ్ మైనార్టీ ఇతర కాంగ్రెస్ ముఖ్య నాయకులతో పాటు తదితరులు పాల్గొన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గంలోని ఐలాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నేతలు ఆ పార్టీకి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ లో చేరారు. ఏఐసీసీ సెక్రటరీ రోహిత చౌదరి వారికి కండువాలు కప్పి స్వాగతించారు. ఈ చేరరికల సందర్భంగా స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతంచేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు మాట్లాడుతూ మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ స్థానం భారీ మెజార్టీతో గెలిపించి తీరుతామన్నారు. మెదక్ ఎంపీ సీటు గెలిస్తే మీ గ్రామాలన్ని శరవేగంగా అభివృద్ధి జరుగుతుందన్నారు.

## మొక్కులు చెల్లించుకున్న భక్తులు



**ప్రజాపక్షం/కౌడిపల్లి :** మండల పరిధిలోని తునికి గ్రామ శివారులో గల శ్రీ నల్ల పోచమ్మ ఆలయం ఆదివారం రోజున భక్తులతో రద్దీ నెలకొంది. వేలాదిమంది భక్తులు దూర ప్రాంతాల నుండి వచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు అమ్మవారికి బోనాలు ఓడి బియ్యం నూతన వస్త్రలు సమర్పించారు. ఆలయ పూజారి శివప్ప, రాజేశ్వర్ శర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఈవో మోహన్ రెడ్డి, ఆలయ కమిటీ బృందం ఏర్పాట్లు చేయించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ వెంకట్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, ప్రభాకర్, గ్రామ నాయకులు మాజీ ఆలయ కమిటీ చైర్మన్‌లు గోపాల్‌రెడ్డి, సాయాగౌడ్, మల్లేశం, మాజీ ఉపసర్పంచ్ కొండల్‌రెడ్డి, నాయకులు మాణికరెడ్డి, రమేష్‌గుప్తా, విష్ణువర్ధన్‌రెడ్డి, శంకర్, కిరణ్‌గుప్తా, మధుసుధన్, ప్రవీణ్ అమ్మవారికి దర్శించుకున్నారు.

## బిఆర్ఎస్ విస్తృత సమావేశం విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/నెక్కొండ :** వచ్చే నెలలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో భారత రాష్ట్ర సమితి అభ్యర్థిని గెలిపించుకోవడం కోసం పార్టీ ఎంపిపిలు, ఎంపిటిసిలు, జడ్పిటిసిలు, భారత రాష్ట్ర సమితి గ్రామ కమిటీలలు నేడు జరగనున్న సమావేశానికి పెద్దయెత్తున హాజరు కావాలని భారత రాష్ట్ర సమితి మండలాధ్యక్షుడు ఎంపిటిసి సంఘని సూరయ్య అన్నారు. సమావేశంలో మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డి, భారత రాష్ట్ర సమితి మానుకోట అభ్యర్థి మాలోత్ కవితలు పాల్గొంటారని, ఎన్నికలలో విజయం సాధించుటకు చేయాల్సిన, అనుసరించాల్సిన వ్యూహాలను పార్టీ శ్రేణులకు వారు దిశా నిర్దేశం చేయనున్నారని ఆయన అన్నారు. కార్యక్రమం మధ్యాహ్నం 3 గంటలకు మండల కేంద్రంలోని మహేశ్వరి గార్డెన్‌లో నిర్వహిస్తున్నమని కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

## నేడు ప్రజావాణి కార్యక్రమం రద్దు

### వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి :** వరంగల్ జిల్లా కలక్టరేట్‌లో నేడు (సోమవారం) నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా 15 వరంగల్ ఎస్సీ పార్లమెంట్ స్థానానికి నామినేషన్ల స్వీకరణ జిల్లా కలెక్టరేట్‌లో కొనసాగుతున్న దృష్ట్యా ప్రజావాణి కార్యక్రమన్ని రద్దు చేస్తున్నట్లు తెలిపారు., ఈ విషయాన్ని ప్రజలు గమనించి ఫిర్యాదు ఇచ్చేందుకు కలెక్టరేట్‌కు రావద్దని సూచించారు.

## పాపన్నపేట లో ఘనంగా రథోత్సవం



**ప్రజాపక్షం/పాపన్నపేట :** మండల కేంద్రమైన పాపన్నపేటలో శ్రీరామనవమి పురస్కరించుకొని గత నాలుగు రోజుల నుండి వెంకటేశ్వరుని జాతర కనుల పండుగగా జరిగింది. పాపన్నపేట శివారులో గల వెంకటేశ్వరుని గుట్టపై వెలసిన మల్లికార్జున స్వామి, వెంకటేశ్వర స్వామి. వీరభద్ర స్వామిల ఆలయాల చుట్టూ జాతర బండ్ల ఊరేగింపు, బోనాలు పద్మవ్యూహం, అగ్ని గుండాలు నిర్వహించారు. శనివారం తెల్లవారుజామున రథోత్సవం వైభవంగా ఊరేగింపు జరిగింది. ఈ రథోత్సవము ముందు 18 పనిబాట్ల వారు రథాన్ని రంగురంగుల పూలతో పచ్చని తోరణాలతో అలంకరించి, రథం ముందు ముగ్గులతో పట్టుపరిచి అన్నాని రతిగా పేరించి వివిధ నైవేద్యములు సమర్పించిన అనంతరం పూజారులు ప్రత్యేక పూజలు చేశారు. పద్మవ్యూహం ముందు నుండి ఆలయం ముందు వరకు భక్తులు పోటీపడుతూ రథాన్ని ముందుకు లాగారు. రథోత్సవంలో మాజీ సర్పంచ్ గురుమూర్తి గౌడ్, ఎంపీటీసీ ఆకుల శ్రీనివాస్, జాతర నిర్వాహకులు గజవాడ రాజేశ్వర్ గుప్తా, సుంకరి కిష్టయ్య, బి కొండరాములు, నరేందర్ రెడ్డి, తూర్పు రాజారాం, కిషన్ రెడ్డి, భూమా గౌడ్, దోసని సంగమేశ్వర్, బెజగం విఠలేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన భవన ప్రారంభం

**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి :** ములుగు జిల్లాలోని జాకారం సమీపంలో ములుగు జిల్లా లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన నూతన భవనం జిల్లా అధ్యక్షుడు వేములపల్లి రాజు, కమిటీ సభ్యులు, లారీ ఓనర్స్‌తో కలిసి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ జిల్లా లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సహకారంతో భవన నిర్మాణం చేపట్టడం జరిగిందని, ములుగు పట్టణంలో లారీ ఓనర్స్‌కు లారీలను పార్కింగ్ చేసేందుకు స్థలం లేక చాలా ఇబ్బందులను ఎదుర్కొనే వారమని, అలాంటి సమ్యలను ఎదుర్కొకుండా స్వంత స్థలం ఏర్పాటు చేసుకొని భవన నిర్మాణం, వాహనాల పార్కింగ్ స్థలం ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. భవన నిర్మాణానికి సహకరించిన జిల్లా లారీ ఓనర్స్ అసోసియేషన్ తరుపున కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో జిల్లా లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మరింత అభివృద్ధి చెందేందుకు ఓనర్స్ అందరూ సహకరించాలని రాజు కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కోనేరు చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు షేక్ ఖాజా పాషా, జనరల్ సెక్రటరీ సుంకర రంగ రామకృష్ణ, జాయింట్ సెక్రటరీ మంచోజు బ్రహ్మాచారి, సయ్యద్ కుతుబుద్దీన్, బద్దం దామోదర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిని గద్దెదించితేనే ప్రజాస్వామ్యానికి రక్షణ



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** భారత రాజ్యాంగాన్ని మారుస్తామన్న బిజెపిని ఓడించి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాలని తెలంగాణ పౌర ఐక్య కార్యాచరణ కమిటీ (జెఎసి) నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి ములుకనూరు గ్రామంలో భారత రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ సెంటర్ వరకు సాగిన ర్యాలీలో పదేండ్లలో బిజెపి ప్రభుత్వ వైఫల్యాలను ఫ్లెక్సీపై ప్రదర్శిస్తూ నిరసన వ్యక్తంచేసారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా పౌర జెఎసి నాయకులు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం వల్ల భారత రాజ్యాంగానికి ప్రమాదం పొంచి ఉందన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నిరంకుశ విధానాలను అవలంబిస్తూ మత ప్రాతిపాదికన రాచరికపు పాలన కొనసాగిస్తుందన్నారు. రాజ్యాంగ సంస్థలైన సిబిఐ, ఇడి, ఐటి, ఇసిలను వారి విధులకు ఆటంకం కలిగిస్తూ స్వప్రయోజనాల కోసం వాడుకుంటుందన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి ప్రత్యామ్నాయంగా ఆర్ఎస్ఎస్ విధానాలను తీసుకువచ్చేందుకు మోడీ ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. దేశంలోని ప్రజాస్వామ్యవాదులు, ప్రజాసంఘాలు, ప్రతిపక్ష పార్టీలు, ప్రజలు దీనిని ఖండించాలన్నారు. భారత రాజ్యాంగం ద్వారానే దేశంలోని ప్రజలు స్వేచ్ఛ, సమానత్వంతో జీవిస్తున్నారన్నారు. నల్ల వ్యవసాయ చట్టాలను తీసుకువచ్చి వాటిని వ్యతిరేకించిన 750మంది రైతులను చంపారన్నారు. మతం, దేవుని పేరుతో విద్వేషాలను సృష్టించి ఓట్లను రాబట్టుకోవాలని బిజెపి చూస్తుందన్నారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగ రక్షణకు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కు ద్వారానే బిజెని ఓడించాలన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ జెఎసి ఛైర్మన్ కవ్వా లక్ష్మారెడ్డి, కోఆర్డినేటర్లు డ్యాగల సారయ్య, ప్రొఫెసర్ వీరన్న నాయక్, చెప్యాల ప్రకాష్, డాక్టర్ ఎదులాపురం తిరుపతి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలుగూరి రాజు, అంబేద్కర్ సంఘం నాయకులు బొల్లంపెల్లి రాజు, కండె సుధాకర్, కాంగ్రెస్ నాయకులు ఆదరి రవీందర్, అశోక్ ముఖర్జీ, గజ్జెల రమేష్, మంగ రాంచంద్రం, నాయకులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రజల్లో అవగాహన కల్పించాలి




**ప్రజాపక్షం/హసన్‌పర్తి :** పర్యావరణ పరిరక్షణ గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలని సుజాత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆకుతోట శాంతారం కర్ణ అన్నారు. హసన్‌పర్తి మండల కేంద్రంలో ఉన్న సుజాత విద్యానికేతన్ పాఠశాలలో ప్రపంచ ధరిత్రి దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. 1970లో మొదటి ధరిత్రి దినోత్సవం జరుపుకోవడం, పర్యావరణ పరిరక్షణ గురించి ప్రజల్లో అవగాహన కల్పించడం, గ్లోబల్ వార్మింగ్‌పై అవగాహన కల్పిస్తూ భూమి సహజ వనరులను కాపాడుతూ భవిష్యత్ తరాలకు అందమైన ఆహ్లాదకరమైన భూమిని అందించడమే ధరిత్రి దినోత్సవం ముఖ్య లక్ష్యమన్నారు. గ్లోబల్ వార్మింగ్‌పై మన పాఠశాల పర్యావరణ మిత్ర యూనిట్ల ఆధ్వర్యంలో గత 25 ఏళ్ల నుంచి సుమారు 30 వేల మొక్కలు దేవాలయాలు, మసీదులు, చర్చిలు, రోడ్లకు ఇరువైపులా ఖాళీ స్థలాల్లో, విద్యార్థుల ఇళ్లలో నాటించడం వాటిని సంరక్షించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా ప్రజల్లో గ్లోబల్ వార్మింగ్ తగ్గించడానికి భూమిని కాపాడటానికి ర్యాలీలు, కరపత్రాల ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ధరిత్రిని, ప్రకృతి సంపదను కాపాడుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతోపాటు వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు నాగరాజు, ప్రవీణ్ పాల్గొన్నారు.

## అండర్ రైల్వేగేట్ బొడ్రాయి ప్రతిష్ఠాపన పై సమావేశం



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** అండర్ రైల్వే గేట్ బొడ్రాయి కమిటీ సమావేశం ఎంఎల్‌సి బండా ప్రకాష్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా బొడ్రాయి ప్రతిస్థాపన ఏర్పాట్లు పై స్థానిక వాడ పెద్దలతోచర్చించి నిర్ణయించుకోవడం జరిగింది. ఈ సమావేశం ఏప్రిల్ 29న ఏర్పాటు చేస్తామని స్థానిక పెద్దలు, వాడ ప్రముఖులు ఉదయం 9 గంటలకు హాజరు కావాలని కోరారు.

## భువనగిరికి తరలిన కాంగ్రెస్ నాయకులు



**ప్రజాపక్షం/బచ్చన్నపేట :** భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు నూకల బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం భువనగిరిలో జరిగే సీఎం రేవంత్‌రెడ్డి భారీ ర్యాలీ కార్యక్రమానికి బచ్చన్నపేట నుండి భారీగా కార్యకర్తలు, ముఖ్య నాయకులు, మహిళ కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు సుమారు 100కుపైగా వాహనాలలో భువనగిరికి తరలివెళ్లడం జరిగింది. ఈ వాహన శ్రేణిని డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీ విజయం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు మసూద్, నల్లగోని పుష్పబాలకిషన్, అల్వాల రాధా ఎల్లయ్య, కాంగ్రెస్ నాయకులు ఆరుగొండ పరుశరాములు, జంగిటి విద్యానాథ్, చెరుకూరి శ్రీనివాస్, గంగ బుచ్చిరెడ్డి, మహిపాల్‌రెడ్డి, వేముల వెంకట్, మేకల రాజు, మాసపేట రవీందర్‌రెడ్డి, దేవరకొండ రమేష్, బందారం క్రాంతి,జింగిటి నరేష్, కర్ర నరేష్, గుంటిపల్లి హరినాథ్, కాంగ్రెస్ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మాదిగ బహుజనులు బిజెపిని ఓడించాలి




**ప్రజాపక్షం/వర్ధన్నపేట :** మాదిగ బహుజనులు బిజెపి పార్టీని జగనన్న పార్లమెంట్ ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించాలని ఆర్ఎస్పి వరంగల్ జిల్లా కార్యదర్శి వాళ్లందాసు కుమార్ అన్నారు. ఆదివారం వర్ధన్నపేట మండల కేంద్రము లో రెవల్యూషనరీ సోషలిస్టు పార్టీ ఆర్ఎస్పి రాష్ట్ర కమిటీ సభ్యులు,వరంగల్ జిల్లా కార్యదర్శి వాళ్లందాసు కుమార్ మాట్లాడుతూ, భారత దేశానికి స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు భారత రాజ్యాంగంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్ ద్వారా ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా లబ్ధి పొందిన మాదిగ బహుజనులు ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను చిత్తుచిత్తుగా ఓడించి భారత రాజ్యాంగాన్ని కాపాడవలసిన బాధ్యత మాదిగ బహుజనులపై ఉందని అంటున్నారు. కేంద్రంలో బిజెపికి మూడవసారి అధికారంలోకి వస్తే భారత రాజ్యాంగాన్ని మారుస్తామని చెపుతున్న బిజెపి పార్టీకి భారత రాజ్యాంగం ఇచ్చిన ఓటు ద్వారానే మాదిగ బహుజనులు బిజెపికి బుద్ధి చెప్పవలసిన అవసరం ఉందని అన్నారు. మనుధర్మ శాస్త్రం ప్రకారం మనిషిని మనిషిగా చూడలేని మనుధర్మ శాస్త్రన్ని అంబేద్కర్ తగలబెట్టి భారత రాజ్యాంగం ద్వారా అన్ని వర్గాల ప్రజలకు హక్కులు పొందపరచిన భారత రాజ్యాంగం స్థానంలో బిజెపి తిరిగి మనుధర్మ శాస్త్రన్ని తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్న బిజెపి పార్టీని ఈ ఎన్నికల్లో భూస్థాపితము చేసి రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మాదిగ బహుజనులపైఉందని ఆయన అన్నారు. మోడీ పది సంవత్సరాల ప్రజావ్యతిరేక విధానాలపై ప్రశ్నించిన మేధావులను కవులను రచయితల పై అక్రమ కేసులు బనాయిస్తూ నియంతృత పాలన కొనసాగిస్తున్న మోడీ కి ఈ ఎన్నికలలో మాదిగ బహుజనులు గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతు సంయుక్త సభ వరంగల్ జిల్లా కన్వీనర్ మల్లెపాక చంద్రమౌళి, ఆర్ఎస్‌పి నాయకులు దుబ్బర సురేందర్, కే.శేషునాథ్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తున్న జెఎసి

ప్రజాపక్షం/భీమదేవరపల్లి: మోడీ ప్రభుత్వం.. బిజెపి పార్టీపై జెఎసి నాయకులు తప్పుడు ప్రచారం చేయడం సరికాదని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరులో ఆయన మీడియాతో మాట్లాడారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని ప్రతి అంశాన్ని మోడీ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. గతంలో రాజ్యాంగంపై మాట్లాడిన అనంత హెగ్డేపై బిజెపి అధిష్టానం క్రమశిక్షణ చర్యలు చేపట్టిందని జెఎసి నాయకులు తెలుసుకోవాలన్నారు. మాజీ సిఎం కెసిఆర్ రాజ్యాంగాన్ని మారుస్తానని మాటలు జెఎసి విస్మరించారా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు బిజెపి పార్టీ ప్రతిష్టను దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఐదు దశాబ్ధాలుగా పూర్తికానీ అయోధ్య రామ మందిరాన్ని ఐదు నెలల్లో పూర్తి చేసామని, దేవుని పేరు చెప్పి ఓట్లు తప్పకుండా అడిగే హక్కు తమకు ఉందన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ మాటలు నమ్మి బిజెపి వ్యతిరేక ప్రచారం చేస్తున్నారన్నారు. అంబేద్కర్ కలలు కన్న పేద ప్రజల సంక్షేమానికి అనేక పథకాలు తీసుకువచ్చిన మోడీ ప్రభుత్వం దేశంలో 25కోట్ల మంది పేద ప్రజలకు మేలు చేసారని అన్నారు. రాజ్యాంగాన్ని ఎవరు మార్చలేరని బిజెపి పార్టీ స్పష్టం చేసిన విషయం జెఎసి నాయకులు తెలుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పైడిపల్లి పృథ్వీరాజ్ గౌడ్, సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య, దొంగల వేణు, మ్యాకల రాజు, బైరి సదానందం, బొజ్జపురి పృథ్వీరాజ్, మాడుగుల అజిత్, అలుగు భాస్కర్, రంజిత్, మధు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసంక్షేమమే బిజెపి ప్రథమ ఎజెండా

**ప్రజాపక్షం/బచ్చన్నపేట :** ప్రజాసంక్షేమమే బీజేపి ప్రథమ ఎజెండా అని బీజేపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు, డోర్నకల్ నియోజకవర్గ ఇంచార్జి బేజాడి బీరప్ప అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో బీజేపి మండల అధ్యక్షుడు చిమ్ముల నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బీరప్ప హాజరై మాట్లాడుతూ దేశంలో మూడోసారి నరేంద్రమోదీ ప్రధానమంత్రి కావాలంటే మండలంలోని పేట, మండలంలోని ప్రతి బూత్‌లో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ కమలం గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గ్రామాలలో కేంద్ర ప్రభుత్వం, పీఎం మోదీ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. కావున నర్సయ్య అధిక మెజార్టీతో పార్లమెంటుకు వెళ్లడం తథ్యమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి చింతకింది సంతోష్, బీజేవైఎం రాష్ట్ర నాయకులు మహిపాల్, మండల సీనియర్ నాయకులు పెండెం నాగేష్, సీతారాములు, మండల నాయకులు గ్రామ కార్యకర్తలు, బూత్‌స్థాయి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## విఎస్ఆర్ నగర్‌లో వెలగని వీధిలైట్లు

**ప్రజాపక్షం/బచ్చన్నపేట :** వీఎస్ఆర్ నగర్ గ్రామ పంచాయితి పరిధిలోని వీధిలైట్లు వెలగడం లేదు. దీంతో ఆ కాలనీ వాసులు అంధకారంలో రోజులు వెలిబుచ్చుతున్నారు. సుమారు మూడు నెలుగా కాలనీలో వీధిదీపాలు వెలగకపోయినా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. బయటకు రావాలంటే చీకటిగా ఉండడంతో భయపడుతున్నారు. రాత్రివేళ విషసర్పాలు సంచరిస్తుండడంతో కాలనీ వాసులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా పంచాయితి అధికారులు స్పందించి వీధిలైట్లను వేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ప్రజాపక్షం/లింగాలఘణపురం :** మండల కేంద లోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 2006 07 సంవత్సరానికి చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సమ్మేళానానికి ప్రధానోపాధ్యాయులు మల్లిఖార్జున్ అధ్యక్షత వహించగా విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి పాఠశాలలో జరిగిన నాటి మధుర స్మృతులను నెమరువేసుకున్నారు. అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ గురువులు గొప్పవారని గురువులు నేర్పిన విద్యాబోధనను నేర్చుకొని సమాజంలో మంచి పేరు తెచ్చుకోవడం ఎంతో అవసరమన్నారు. అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/వర్ధన్నపేట :** వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన బీష్వాక శాంత బాబు దంపతుల పెద్ద కూతురు స్వాతి (31) అనారోగ్య కారణాలతో ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న శాంతమ్మ చిన్ననాటి క్లాస్మేట్స్ సేవా నిధి మిత్ర బృందం సభ్యులు ఆదివారం బాధిత కుటుంబాన్ని సందర్శించి సానుభూతి తెలిపారు. స్వాతి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రూ. 5116 లను ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సేవ నిధి మిత్రబృందం ప్రతినిధులు సెర్ప్ సిసి గోలి కొమురయ్య, నల్లబెల్లి మాజీ సర్పంచ్ ముత్యం సంపత్, సీనియర్ పాత్రికేయులు గజ్జల శ్రీనివాస్, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ డిఈ మాలోత్ సుందర్, చాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ చైర్మన్ కృష్ణమూర్తి, శ్రీనివాస్, యాకయ్య, మంజుల, తదితరులు ఉన్నారు.

# పెద్దమ్మతల్లి సల్లంగా చూడు..

ప్రజాపక్షం/కొల్చారం : కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ ప్రతిష్టాపన, కళ్యాణోత్సవం, బోనాలు మూడు రోజులు నిర్వహించేటటువంటి కార్యక్రమంలో మూడు రోజులపాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నది గౌడ సంఘం అధ్యక్షుడు గజిని వెంకట గౌడ్ తెలిపారు. ఈ అన్నదాన దాత శ్రీ నాయిని సునీత వెంకట్ గౌడ్ (గజినీ) మాజీ సర్పంచ్ అప్పాజీపల్లి, గౌడ సంఘం



అధ్యక్షులు ఆదివారం రోజున అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. పోతంశెట్టిపల్లి తాజా మాజీ సర్పంచ్ గడ్డమీది నాగరాణి, ముదిరాజ్ సంఘం కొల్చారం మండల అధ్యక్షులు గడ్డమీది నర్సింలు, పోతంశెట్టిపల్లి ముదిరాజ్ సంఘం సభ్యులు పుల్లబోయిన నర్సింలు, పుల్లబోయిన పోచయ్య, గాండ్ల యాదగిరి, గడ్డమీది బ్రహ్మం, గడ్డమీది మహేష్, గడ్డమీది నాగయ్య, గాండ్ల యాదగిరి, గుండు నాని, గడ్డమీది రాములు, పుల్లబోయిన దుర్గేష్, మాజీ సర్పంచ్ కొమ్ముల యాద గౌడ్, సాయిని రాజేష్, ఈ కార్యక్రమంలో పోతంశెట్టిపల్లి ముదిరాజ్ సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు, నాయకులు వివిధ గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా ఎంఎల్ఏ చింతాప్రభాకర్ జన్మదినం



ప్రజాపక్షం/సదాశివపేటః స్థానిక ఎమ్మెల్యే చింతాప్రభాకర్ జన్మదిన వేడుకలను సదాశివపేట పట్టణంలో ఘనంగా ఆయన నివాసంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిదులు ,పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున శాలువాతో సన్మానించి కేక్ కట్ చేసి చింతా ప్రబాకర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## రహదారులపై ధాన్యం ఆరబోస్తే చర్యలు తప్పవు

ప్రజాపక్షం/దుబ్బాక: రహదారులపై వరి ధాన్యం ఆరబోసే వారిపై చర్యలు తప్పవని దుబ్బాక సీఐ పీ. శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం దుబ్బాకలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని కల్లాల్లో గాని, ఇతర ఖాళీ ప్రాంతాల్లో గాని ఆరబోయాలని రహదారులపై ఆరబోయవద్దని సూచించారు. రహదారులపై ధాన్యం ఆరబోసి దానిపై ప్లాస్టిక్ సంచులు బండ రాళ్లు పెట్టడం ద్వారా వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారని పేర్కొన్నారు. వాహనదారులు రాత్రి పూట ప్రయాణించేటప్పుడు ధాన్యం కుప్పలను గమనించి నెమ్మదిగా వెళ్లాలని కోరారు. అజాగ్రత్తగా వాహనం నడపవద్దని సూచించారు.

## అమ్మ దయతో అన్నింటా శుభం జరగాలి



మాజీ మంత్రి హరీష్‌రావు

ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి : సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం గంగాపూర్‌లో జరుగుతున్న పెద్దమ్మ తల్లి ఉత్సవాల్లో భాగంగా మాజీ మంత్రి హరీష్‌రావు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి దయదీవేనలతో మనం చేసే కార్యం సఫలం కావాలని, గంగాపూర్ ప్రజలకు అన్నింట శుభం కలుగాలని అమ్మవారిని వేడుకుంటున్నట్లు తెలిపారు. ఈప్రజలంత సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు. ఈసందర్భంగా ముదిరాజ్ కులసంఘాలు ప్రతినిధులు హరీష్‌రావును సన్మానించారు.

## మెదక్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం



ప్రజాపక్షం/కొండపాకః రాబోయే పార్లమెంటు ఎన్నికలలో మెదక్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు కందూరి ఐలయ్య అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు ప్రాధాన్యత ఇస్తుందని అందరికీ సముచిత స్థానం కల్పిస్తుందని అన్నారు.మెదక్ పార్లమెంటు స్థానం ముదిరాజ్ బిడ్డ వర్గానికి కేటాయించడం హర్షణీయమన్నారు. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గంలోని బీసీ ప్రజలే కాకుండా అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధుకు మద్దతు పలుకుతున్నారని మెదక్ నుండి నీలం మధు అఖండ మెజార్టీతో గెలుపు ఖాయమన్నారు.కల్లబొల్లి మాటలతో బిజెపి బీఆర్ఎస్ పార్టీలు ప్రజలను మోసం చేస్తుందని అసెంబ్లీ ఎన్నికలలో దుబ్బాకలో బిజెపి అభ్యర్థి రఘునందన్ రావును ప్రజలు తిరస్కరిస్తే ఎంపీగా ఎలా పనికొస్తాడని, అలాగే బిఆర్ఎస్ అభ్యర్థి మాజీ కలెక్టర్ ప్రస్తుత ఎమ్మెల్సీ వెంకట్రామి రెడ్డి గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వానికి కొమ్ము కాస్తూ ప్రాజెక్టుల పేరుతో పేద ప్రజల భూములు లాక్కొని రైతులను రోడ్డుపాలు చేసిన ఘనత వెంకట్‌రామ్ రెడ్డి దేనని, బిజెపి బీఆర్ఎస్ పార్టీల డిపాజిట్ గల్లంతవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కొండపోచమ్మ టెంపుల్ మాజీ డైరెక్టర్ కృష్ణారెడ్డి, కుకునూర్‌పల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాగం వెంకటేష్, రాయవరం గ్రామ అధ్యక్షులు రంగా శంకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, అండాలమ్మ, శంకర్ యాదవ్, పబ్బోజు రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబ సభ్యులకు బియ్యం వితరణ



ప్రజాపక్షం/కొహెడః కొహెడ మండలంపెద్ద సముద్రాల గ్రామానికి చెందిన ఏనుగుల కొమరవ్వ ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, కొహెడ మండల కురుమ సంఘం ఆధ్వర్యంలో మృతుని కుటుంబ సభ్యులకు 50కిలోల బియ్యం వితరణ చేశారు.ఈ సందర్భంగా మండల కురుమ సంఘం అధ్యక్షుడు కోనే శేఖర్ మాట్లాడుతూ మండలంలోని కురుమ కుల బాంధవులు ఎవరు మరణించిన, వారికి మండల కురుమ సంఘం అండగా ఉంటుందన్నారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతికి గల కారణాలను తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కురుమ సంఘం సహాయ కార్యదర్శి చిగిరి కొమురయ్య, ఉపాధ్యక్షుడు చుక్క అశోక్, ప్రధాన కార్యదర్శి కూకట్ల శ్రీశైలం, సహాయ కార్యదర్శి మీసా కొమురయ్య,తిరుపతి, కోశాధికారి ఈరు రాజయ్య, రాజమల్లయ్య, కనకయ్య, బిరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల అవసరాలు తీర్చడంలో విఫలం



ప్రజాపక్షం/తొర్రూరు : సీపిఐ ఎంఎల్ 55వ ఆవిర్భావ దినోత్సవాన్ని నేడు గ్రామ గ్రామాన ఘనంగా జరుపుకోవాలని సీపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథ) తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న పిలుపునిచ్చారు. ఆదివారం మహబాదు జిల్లా తొర్రూరు డివిజన్ కేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రివిజనిజం, నయా రివిజనిజాలను తిరస్కరిస్తూ భారత విప్లవోద్యమాన్ని ప్రజాయుద్ధ పందాలు అభివృద్ధి చేయడానికి మార్క్స్ మహోపాధ్యాయుడు, లెనిన్ జన్మదినాన్ని పురస్కరించుకొని 1969, ఏప్రిల్ 22న సీపిఐ ఎంఎల్ ఏర్పడిందన్నారు. దేశాన్ని 75 సంవత్సరాలుగా పాలిస్తున్న పాలక వర్గ పార్టీలు ప్రజల కనీస అవసరాలను తీర్చడంలో పూర్తిగా విఫలం అయ్యారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను పూర్తిగా విక్రయించి ప్రజలు జీవించే హక్కును కాలరాస్తున్నాడన్నారు. ప్రశ్నంచే గొంతులను అక్రమ కేసులు పెట్టి జైలు నిర్భంధాలతో రాజ్యమేలుతున్నారన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తూ ఇతర పార్టీలను విమర్శించడం వరకే పరిమితం అవుతున్నారన్నారు. కేంద్ర రాష్ట్ర పాలకులు ప్రజారంజక పాలనను సాగించి ప్రజల అభివృద్ధికి పాటుపడే వరకు విప్లవ పార్టీలు ప్రజలవైపు పోరాడుతుందన్నారు. అందుకు ప్రజలంతా సహకారం అందించాలన్నారు. ఈకార్యక్రమంలో డివిజన్‌లోని వివిద మండలాల నాయకులు చింతా నవీన్, గుగులోతు పూల్ సింగ్, వెంకటయ్య, యాకయ్య, బిక్షం, అబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా వాహనాల తనిఖీలు

ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధిః ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలో మే నెలలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. వెంకటాపూర్ మండల కేంద్రంలో ఆదివారం పస్రా ఎస్ఐ చల్ల రాజు ఆదేశాల మేరకు పోలీసులు వాహనాల తనిఖీలు చేశారు. అనుమానితులను విచారణ చేసి విడిచిపెట్టారు. అలాగే ఎలాంటి అనుమానాలు వచ్చిన కఠిన చర్యలు తీసుకుంటామని వాహనదారులను హెచ్చరించారు. ప్రతి ఒక్కరు చట్టానికి లోబడి ప్రయాణాలు చేయాలన్నారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోచమ్మ తల్లి కల్యాణ మహోత్సవం

ప్రజాపక్షం/నిజాంపేట్ : నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో శ్రీ పోచమ్మ తల్లి వార్షికోత్సవంలో భాగంగ నిన్నటి రాత్రి పోచమ్మ తల్లిని గ్రామంలో ఊరేగింపు నిర్వహించి తదనంతరం ప్రతిష్ట కొరకై నీటిలో ఉంచి ఉదయం వేద పండితుల నడుమ వేదమంత్రాలతో హోమం పూర్తయిన తర్వాత నూతన ఆలయంలో పోచమ్మ తల్లి విగ్రహాన్ని ప్రతిష్టించడం జరిగింది. అనంతరం పోచమ్మతల్లి కళ్యాణ మహోత్సవం కనుల పండుగ నిర్వహించారు. ప్రథమ వార్షికోత్సవంలో భాగంగా 2వ రోజు ఆదివారం రోజున మాల సంఘం కులస్తుల ఆధ్వర్యంలో పోచమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా చేపట్టారు. పోచమ్మతల్లి కళ్యాణ మహోత్సవ భక్తులు మహిళలు అధిక సంఖ్యలో వచ్చి అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కళ్యాణ మహోత్సవం అనంతరం అమ్మవారికి ఓడి బియ్యం సమర్పించి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాల కుల సంఘ పెద్దలు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## మండలం జోగిపేటలో దారుణం



ప్రజాపక్షం /సంగారెడ్డి ప్రతినిధి : అందోల్ మండలం జోగిపేట పట్టణంలోని వడ్డెర కాలనీకి చెందిన నాగరాజు ఓ షాపులో కేబుల్ దొంగతనం చేయగా ఆ విషయాన్ని అదే కాలనీకి చెందిన వడ్డేర శేఖర్ చూసి షాపు యాజమానికి తెలియజేయగా,షాపు యాజమాని నాగరాజును పిలిపించి పోలీసులకు తెలియజేస్తానని బెదిరించగా నాగరాజు ఈ విషయాన్ని శేఖర్ తెలియజేసాడని శేఖర్‌పై పగ పెంచుకొని మాట్లాడుదామని పిలిచి మెదనులిమి సమీఫంలోఉనబాయిలో పడవేశారు. ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు నాగరాజు ఇంటిపై దాడికి యత్నించగా నాగరాజు ఆదివారం సెల్ టవర్ ఎక్కి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు కేసు నమోద చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



ప్రజాపక్షం/దుబ్బాక : సిద్దిపేట రూరల్ మండలం తోర్నాల్ గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. దుబ్బాక మండలం అప్పనపల్లి గ్రామానికి చెందిన దుబాసి భాను(24) శనివారం రాత్రి తిమ్మాపూర్ నుండి అప్పనపల్లికి బైక్ పై వెళ్తున్న క్రమంలో తోర్నాల గ్రామ శివారులో తోర్నాల కు చెందిన వాసూరి యాదయ్య, వాసూరి తిరుపతి అనే రైతులు అప్పనపల్లితోర్నాల రోడ్డుపై వడ్ల ధాన్యం కుప్పలు పోసి ధాన్యంపై పెద్ద బండరాయిలు పెట్టారు. అదే రోడ్డుపై ఇంటికి వెళ్తున్న భాను వడ్ల ధాన్యం రాశులు కనిపించకపోవడంతో గుద్దుకొని రాళ్లపై పడి అక్కడికక్కడే మృతి చెందాడు. రోడ్డు పై ధాన్యం రాసులు పోసిన రైతులపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## ఐఎఎస్ అఖిల్ యాదవ్‌కు ఘన స్వాగతం

ప్రజాపక్షం/కొండపాక : సిద్దిపేట జిల్లా కొండపాక మండల కేంద్రానికి చెందిన బుద్ధి అఖిల్ యాదవ్ 2021 సంవత్సరంలో యుపిఎస్ సివిల్స్ ఫలితాలలో ఆల్ ఇండియా 556 ర్యాంకుతో ఐపీఎస్ అధికారిగా సెలెక్ట్ అయి ఢిల్లీలో ట్రైనింగ్ చేస్తుండగానే తన అనుకున్న లక్ష్యం ఐఏఎస్ కల నెరవేరలేదని 2023 యుపిఎస్ మెయిన్స్ ఎగ్జామ్‌కు హాజరై ఆల్ ఇండియా 321 ర్యాంకు సాధించి 2024 జనవరిలో ఇంటర్వ్యూ అనంతరం వెలువడిన ఫలితాలలో ఐఏఎస్‌గా సెలెక్ట్ అయి ఆదివారం గ్రామానికి విచ్చేసిన సందర్భంగా అఖిల్‌కు ఘన స్వాగతం పలికారు.